క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే గండ్ర రాక

చిట్యాల: మండలంలోని నైన్‌పాక గ్రామంలో 33/11కేవీ విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణానికి, వరికోల్‌పల్లి గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన, అలాగే గ్రామంలో సీసీ రోడ్లు ప్రారంభం చేయుటకు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నేడు(బుధవారం) రానున్నట్లు జెడ్పీటీసీ గొర్రె సాగర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు హాజరుకాగలరని ఆయన పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాటారం: కాటారం 132కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా నేడు(బుధవారం) సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏడీఈ నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు అంతరాయానికి సహకరించాలని ఏడీఈ కోరారు.

దరఖాస్తు చేసుకోవాలి

మల్హర్: అర్హులైన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి(ఏఓ) ముంజ మహేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18/06/2023 నాటికి నూతన పాసు పుస్తకం పొందిన రైతులు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 18 నుంచి 59 సంవత్సరాలు నిండిన (14/08/1964-14/08/2005) వారు క్లస్టర్ పరిధిలోని ఏఈఓలకు పట్టా పాస్‌బుక్, ఆధార్, నామిని ఆధార్ జిరాక్స్ పత్రాలను సమర్పించాలని వెల్లడించారు. అలాగే పోడు పట్టాలు తీసుకున్న పోడు రైతులకు బీమాకు దరఖాస్తు చేసుకోవచ్చాన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కాటారం: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐలో ఆగస్టు 2023 సెషన్ కోసం ఎన్‌సీవీటీ ప్యాట్రన్ కింద ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్స్‌లో రెండవ దశ ప్రవేశ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ భిక్షపతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటి(బుధవారం) నుంచి ఈ నెల 31 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులు పదవ తరగతి సర్టిఫికెట్ ప్రకారం ఆన్‌లైన్ దరఖాస్తులో వివరాలు నమోదు చేయాలని, సెల్ఫ్ ఫొటోస్ అప్లోడ్ చేస్తే దరఖాస్తు తిరస్కరించబడుతుందని తప్పనిసరిగా పాస్‌పోర్టు సైజు ఫొటో మాత్రమే అప్లోడ్ చేయాలని సూచించారు.

నవోదయలో ప్రవేశాలకు..

భూపాలపల్లి అర్బన్: జవహర్ నవోదయ విద్యాలయల్లో ప్రవేశాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మమునూరు విద్యాలయ ప్రిన్సిపల్ పూర్ణిమ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆరో తరగతిలో ప్రవేశాలకు ప్రవేశ పరీక్ష కోసం ఆగస్టు 10వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

ఆర్థిక సాయం



టేకుమట్ల: మండలంలోని రాఘవరెడ్డిపేట గ్రామానికి చెందిన కన్నె మహేందర్ అనే గీత కార్మికుడు ఇటీవల అగ్ని ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ పరామర్శించి, రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. అండగా ఉంటామని బాధితుడికి ధైర్యం చెప్పారు. అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

తిర్మలాపూర్‌లో..



చిట్యాల: మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన చేరాల బిట్టు అనే విద్యార్థి ఇటీవల ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి మృతుడిస్నేహితులు మంగళవారం రూ.14 వేలు ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు నల్ల నవీన్, గోపాగాని నరేష్, అజయ్, ఆరెల్లి సురేష్, అశోక్, నరేష్, రాజు, ప్రశాంత్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి



మహాముత్తారం: అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలుపుతున్న కార్మికులు



కాటారంలో..



చిట్యాల: మాట్లాడుతున్న నాయకులు



మల్హర్: మద్దతు తెలుపుతున్న మల్హల్‌రావు



భూపాలపల్లి రూరల్: దీక్షలో పాల్గొన్న పంచాయతీ కార్మికులు



మొగుళ్లపల్లి: మద్దతు తెలుపుతున్న సర్పంచ్‌లు

భూపాలపల్లి రూరల్: తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ.. గ్రామ పంచాయతీ సిబ్బంది ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేస్తున్న సమ్మె మంగళవారం ఆరో రోజుకు చేరింది. ఈ సందర్భంగా కార్మికులు జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అంబేడ్కర్ విగ్రహానికి సమర్పించారు. అనంతరం జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. కార్మికులకు 11వ పీఆర్సీలో నిర్ణయించిన విధంగా కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. డిమాండ్ల పరిష్కారం అయ్యే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ నాయకులు శ్రీకాంత్, జేఏసీ జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీధర్, వెంకటేష్, అశోక్, ఓదెలు, సదాశివారెడ్డి, నందు నాయక్, సుదర్శన్ పాల్గొన్నారు.

కాటారం: తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె మండలంలో కొనసాగుతుంది. ఆరవ రోజులో భాగంగా మంగళవారం కార్మికులు ప్రధాన కూడలిలోని అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి తమ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సంఘం నాయకులు దోమల శ్రీనివాస్, మెండ మల్లేశ్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జీపీ కార్మికుల సమ్మెతో.. గ్రామాల్లో చెత్తా, చెదారం పేరుకుపోయి దుర్గంధం వస్తుందని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేస్తున్న సమ్మెకు అన్నారెడ్డి, పలు గ్రామాల సర్పంచ్‌లు సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మోటే ధర్మారావు, సర్పంచ్ బెల్లంకొండ మాధవి శ్యాంసుందర్ రెడ్డి, నైనకంటి ప్రభాకర్ రెడ్డి, చంద్రమౌళి, రాజేందర్ రెడ్డి, రమాదేవి, రాములు, జీపీ కార్మికులు కుమారస్వామి, రాయరాకుల రమేష్ పాల్గొన్నారు.

మల్హర్: పంచాయతీ కార్మికుల సమ్మెకు ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు, ఎంపీటీసీ ఏనుగు నాగరాణి మంగళవారం మద్దతు ప్రకటించారు. పారిశుద్ధ్య కార్మికులకు పీఆర్సీలో ఉన్న విధంగా రూ.19500 పెంచాలన్నారు. కాంగ్రెస్ పార్టీ తాడిచర్ల గ్రామ శాఖ అధ్యక్షుడు కేసారపు చంద్రయ్య, కారోబార్ సంఘం మండల అధ్యక్షుడు శ్రీకాంత్, కారోబార్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె మంగళవారం నాటికి ఆరో రోజుకు చేరింది. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ శ్రీకాంత్, జిల్లా కన్వీనర్ వెంకటేష్ హాజరై మాట్లాడుతూ జీపీ సిబ్బంది సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు వినోద్‌రెడ్డి హాజరై వారికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జీపీ సిబ్బంది మండల అధ్యక్ష, కార్యదర్శులు మ్యాదరి రాజేందర్, జిల్లెల కుమార్ పాల్గొన్నారు.

మహాముత్తారం: తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ గ్రామపంచాయతీ సిబ్బంది చేపట్టిన సమ్మె మంగళవారం ఆరోవరోజుకు చేరింది. మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది, విద్యార్థులు

మహదేవపూర్: మండలంలోని అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం కిష్టరావుపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో ప్రపంచ జనాభ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు సికిల్ సేల్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ మషక్ అలి, ఎన్ఎంలు సుజత, లావణ్య, స్వప్న, ఉపాధ్యాయుడు రాకేష్ రెడ్డి, సల్మ పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి



రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ

మంగపేట: వర్షాకాలం దృష్ట్యా సీజన్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య అన్నారు. మండలంలోని చుంచుపల్లి పీహెచ్‌సీని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సీజన్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు సూచనలు ఇవ్వాలని, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం రిజిస్టర్, పీహెచ్‌సీ నిర్వహణ రికర్డులను పరిశీలించారు. వైద్య సిబ్బంది ఉన్నారు.

సభ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

గణపురం: దగాపడ్డ తెలంగాణాలో మార్పుకోసం -మహా ఉద్యమం పేరిట ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆగస్టు 1వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మంద మహేష్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో మంగళవారం మార్పు కోసం-మహా ఉద్యమం సభ వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తొమ్మిది సంవత్సరాల పాలన విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాడన్నారు. ఉద్యోగాలు భర్తీ చేయకుండా యువతను మోసం చేస్తున్నాడన్నారు. కేసీఆర్ అహంకార పాలనకు చరమగీతం పాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ మండల కన్వీనర్ గంధం సాంబరాజు, శ్రీను, సతీష్, చందు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో నాణ్యమైన భోజనం



ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలిస్తున్న దేశీరాం నాయక్

మహదేవపూర్: గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించడం జరుగుతుందని ఎటీడీఓ దేశీరామ్ నాయక్ అన్నారు. మంగళవారం గిరిజన సహకార సంఘం కార్యాలయంలో గిరిజన వసతి గృహాలకు అందించే ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు మెను ప్రకారం ఆహారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జీసీసీ మెనేజర్ హరిలాల్, ఆశ్రమ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ లత, శైలజ, లక్ష్మి ప్రియంక, ప్రధానోపాధ్యాయులు శివరాజం, నాగేంద్ర, శారద, శివలక్ష్మి, దివ్యశ్రీ, శైలజ, వనిత, జీసీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



కాటారం: పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్న ఆర్డీఓ వీరబ్రహ్మాచారి

కాటారం: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అధికారులు ఎన్నికల నిర్వహణ పనుల్లో నిమగ్నమవుతున్నారు. ఇందులో భాగంగా కాటారం మండల కేంద్రంలోని పలు పోలింగ్ కేంద్రాలను మంగళవారం మంథని ఆర్డీఓ వీరబ్రహ్మాచారి పరిశీలించారు. 145, 146, 147 నంబర్ గల పోలింగ్ బూత్‌లను పరిశీలించి స్థితిగతులపై ఆరా తీశారు. ఒక్కో బూతుకు కేటాయించిన ఓటర్ల సంఖ్య తదితర అంశాలను గూర్చి రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్‌బూతుల్లో సౌకర్యాలు మెరుగుపర్చాలని బూతుస్థాయి అధికారులకు తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఆర్డీఓ వెంట తహసీల్దార్ జీవాకర్‌రెడ్డి, ఆర్ఐ వెంకన్న, కాటారం రేంజర్ మధుబాబు ఉన్నారు.

మల్హర్: మండలంలోని తాడిచర్ల గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను ఆర్డీఓ వీరబ్రహ్మాచారి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తాడిచర్ల వెల్మలపల్లి ప్రాథమిక పాఠశాల, పాత జిల్లా పరిషత్ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెల్మలపల్లి(250) కేంద్రాన్ని, పాత జిల్లా పరిషత్ పాఠశాలలోకి మార్పు చేయడానికి స్థానికుల అభ్యంతరాలను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రం మార్పుకు ఈసీకి ప్రతిపాదనలు పంపించనున్నట్లు ఆర్డీఓ స్పష్టం చేశారు. యువతి, యువకులు తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ సరిత ఉన్నారు.

విద్యుత్ మరమ్మతు కేంద్రంలో చోరీ



సీసీ ఫుటేజిని పరిశీలిస్తున్న ఎస్సై

చిట్యాల: మండల కేంద్రంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు కేంద్రంలో సోమవారం అర్ధరాత్రి దుండగులు చోరీకి పాల్పడ్డారు. సుమారు రూ. 6లక్షల 70వేల విలువైన కాపర్ వైర్‌ను ఎత్తుకెళ్లారు. ఈ ఘటనపై బాధితుడు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.. బాధితుడు హనుమకొండకు చెందిన కాంట్రాక్టర్ రేసోజు వేణుగోపాలచారి 33/11 కేవి సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రంలో పనులు చేపడుతున్నారు. మూడు మండలాలకు (టేకుమట్ల, మొగుళ్లపల్లి, చిట్యాల) చెందిన రైతుల కోసం కాపర్‌తీగను తీసుకొచ్చి షెడ్‌లో ఉంచాడు. అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు షెడ్‌లోకి చొరబడి పాత కాపర్ వైర్ 6 వందల కేజీలు, కొత్త కాపర్ వైర్ 250 కేజీలు ఎత్తుకెళ్లినట్లు పేర్కొన్నారు. కాగా మంగళవారం ఉదయం మేకానిక్ హన్మంతు షెడ్‌కు వచ్చే సరికి షెటర్ తాళం పగులగొట్టి ఉండటంతో సంబంధిత కాంట్రాక్టర్‌కు సమాచారం అందజేశారు. ఈ విషయం స్థానిక ఎస్సై రమేష్‌కు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకుని క్లూస్‌టీమ్ సాయంతో షెటర్ తాళం తీయగా అందులోని విలువైన కాపర్‌వైర్‌ను ఎత్తుకెళ్లినట్లు వారు తెలిపారు. అనంతరం అక్కడి వారి వేలిముద్రలు సేకరించారు. అలాగే సీసీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై తెలిపారు.

కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమి

చిట్యాల: మండలంలోని చైన్‌పాక శివారు అందుకుతండా గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 209లో ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుందని అందుకుతండా సర్పంచ్ సిద్దంకి భాస్కర్ మంగళవారం తహసీల్దార్ సుమన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో కొంత మంది ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం చేసుకుని అక్రమంగా సాగుచేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ భూమిని సంబంధిత అధికారులు భూమి చుట్టూ హద్దులు కేటాయించి గ్రామ పంచాయతీ ఆధీనంలోకి తీసుకురావాలని తహసీల్దార్‌ను కోరారు. దీంతో తహసీల్దార్ స్పందించి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు.

నామమాత్రంగా సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న ఎంపీపీ మల్హల్‌రావు

మల్హర్: మల్హర్ మండలం తాడిచర్ల ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిసాగింది. అధికారులు, ప్రజాప్రతినిధులు సరిగ హాజరుకాకపోవడంతో సమావేశం నామమాత్రంగా సాగించారు. ఈ సమావేశాని మండలంలోని 7 ఎంపీటీసీలుకుగాను ఎంపీపీ, ఇద్దరు ఎంపీటీసీలు, 15 మంది సర్పంచ్‌లుకుగాను ఇద్దరు సర్పంచ్‌లు మాత్రమే హాజరయ్యారు. వ్యవసాయశాఖ, విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, ఐకేపీ, ఉపాధిహామీ, తదితరులు శాఖల అధికారులు మాత్రమే హాజరయ్యారు. ఉన్నతాధికారులు స్పందించి సమావేశాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ మల్కప్రకాష్‌రావు, ఎంపీడీఓ నరసింహమూర్తి, సర్పంచ్‌లు రాజునాయక్, లింగమూర్తి, ఎంపీటీసీలు నాగరాణి, మల్క కవిత, అధికారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



చిట్యాల: పరామర్శిస్తున్న సత్యనారాయణరావు

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండలంలోని భాగిర్తిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండీ అహ్మద్ హుస్సేన్ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు పరామర్శించి, మృతదేహానికి నివాళులర్పించారు. ఆయన వెంట మండల నాయకులు ఉన్నారు.

చిట్యాల: మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన కలవేని ప్రవీణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. దీంతో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు మంగళవారం బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, మండల నాయకులు దొడ్డి కిష్టయ్య, చేన్న చెందర్, సురేష్ ఉన్నారు.

నాణ్యమైన విత్తనాలు అందించడమే లక్ష్యం

మొగుళ్లపల్లి: రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు అందించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ పనిచేస్తుందని ఏఆర్ఎస్‌కే ప్రొపేటర్ నరసింహారెడ్డి అన్నారు. విత్తనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో విత్తన రథం ద్వారా ప్రచారం నిర్వహించి, రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో సీడ్స్ వృద్ధి చేసి, విత్తనాలను వివిధ ఆగ్రోస్, పీఏసీఎస్‌ల ద్వారా రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విత్తనాభివృద్ధి సంస్థ అధికారి భిక్షపతి, రైతులు పాల్గొన్నారు.

ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

వాజేడు: ఉద్యమాలు చేస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని, వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింతూరి వెంకట్రావ్ అన్నారు. మండలంలోని ధర్మవరంలో వాడబలిజ సేవా సంఘం సభ్యులతో మంగళవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీసీ చేతివృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లక్ష రూపాయల పథకం జాబితాలో వాడబలిజలు లేక పోవటం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలోని వాడబలిజల సమస్యల పరిష్కరం కోసం దశల వారీగా ఉద్యమం చేపట్టాలిన్న సమయం వచ్చిందన్నారు. అందరూ ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

పెంచిన వేతనాలు విడుదల చేయాలి

ములుగు రూరల్: మధ్యాహ్న భోజన కార్మికులకు సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా పెంచిన వేతనాలను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బండి నర్సయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు చేపడుతున్న నిరవధిక సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల పెండిగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ ప్రకటించిన వేతనాలు ఇప్పటికీ అందలేదన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి వెంటనే పెంచిన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందించాల్సిన కోడిగుడ్లు, ఇతర సామాగ్రిని వెంటానే అందించాన్నారు. సమస్యలను పరిష్కరించని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యాల రాజు, రాజేందర్, సామల రమ, రాజకుమారి, ప్రమీల, శోభ, పోచమ్మ, సరోజన, ఫర్వీన, రమణ, ఉమ, శ్రీనివాస్, సుజాత, సీత, మహలక్ష్మీ పాల్గొన్నారు.

చెట్లతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం



మొక్కలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ అన్నారెడ్డి

మొగుళ్లపల్లి: పర్యావరణ పరిరక్షణ చెట్లతోనే సాధ్యం అని ముల్కలపల్లి సర్పంచ్ చదువు అన్నారెడ్డి అన్నారు. మంగళవారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని మొక్కలు పెంచితేనే మానవ మనుగడ సాధ్యమన్నారు. ప్రతీ ఇంటికి ఆరు మొక్కలను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మౌనిక, వార్డుసభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.